


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి గురువారం 07-07-2022 సంపుటి: 03 సంచిక: 283 పేజీలు: 4 వెల: రూ 3-00


## ఏపీపీఎస్సీ గ్రూప్-1 ఫలితాలు విడుదల




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన గ్రూప్ 1 ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థుల వివరాలను ఏపీపీఎస్సీ మంగళవారం వెల్లడించింది. వీరిలో 96 మంది పురుషులు, 67 మంది మహిళలు ఉన్నారు. గ్రూప్ 1 పరీక్షలు 2018 లో జరిగాయి.మొత్తం 167 ఉద్యోగాల భర్తీకి ఏపీపీఎస్సీ గతంలో నోటిఫికేషన్ ఇచ్చి.. 165 పోస్టులను భర్తీ చేసింది. మిగిలిన రెండు స్థానాలను స్పోర్ట్స్ కోటా కోసం రిజర్వ్ చేసింది. గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్‌లో డిప్యూటీ కలెక్టర్లు (30), అసిస్టెంట్ కమిషనర్స్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్ ఆఫీసర్స్ (8), డీఎస్పీలు (27), ఎంపీడీవోలు (47 ), డీఎస్పీ (జైళ్ల శాఖ-1), డీఎఫ్ఓ (1), అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్లు (11), ఆర్డీవోలు (5), జిల్లా రిజిస్ట్రార్లు (1), ఎస్సీ సంక్షేమ అధికారి (1), బీసీ సంక్షేమ అధికారి (1), డీపీఓ (1), గ్రేడ్-2 మున్సిపల్ కమిషనర్లు (1), వైద్యారోగ్య పరిపాలనలో అడ్మినిస్ట్రేటీవ్ అధికారులు (6), అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ (6) తదితర పోస్టులున్నాయి.నాలుగేండ్ల సుధీర్ఘ విరామం తర్వాత గ్రూప్ 1 ఫలితాలు విడుదల చేస్తున్నట్లు ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ తెలిపారు. 167 పోస్టుల భర్తీకి లక్షన్నర మంది హాజరుకాగా, 325 మంది ఇంటర్వ్యూ వరకు వచ్చినట్లు చెప్పారు. కోర్టు తీర్పునకు లోబడి ఈ ఫలితాలు వర్తిస్తాయని పేర్కొన్నారు. డిజిటల్ వద్ధతిలో వ్యాల్యూయేషన్ జరిపామన్నారు. వచ్చే నెలలో గ్రూప్1, 2 నోటిఫికేషన్లు జారీ చేస్తామని వెల్లడించారు. మూల్యాంకనం అంత పూర్తి పారదర్శకంగా జరిగినందున అభ్యర్థులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

## కడప జిల్లా పర్యటనకు సీఎం జగన్..

### రెండు రోజుల పాటు..
### 7 న పులివెందుల, వేంపల్లెలో పలుకార్యక్రమాలలో పాల్గొననున్న సీఎం
### 8న తండ్రి దివంగత వైఎస్సార్‌కు కుటుంబ సభ్యులతో కలసి ఘన నివాళి




పులివెందుల/కడప: జిల్లాలో ఈనెల 7,8 తేదీలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగం షెడ్యూల్ ఖరారు చేసింది. 7వ తేదీ ఉదయం 9 గంటలకు ముఖ్యమంత్రి తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరి 9.20 గంటలకు గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ 9.30కి బయలుదేరి 10.20 గంటలకు కడప విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి 10.30కి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి 10.55కు పులివెందులలోని బాకరాపురం హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 10.55కు హెలీప్యాడ్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 11 గంటలకు పులివెందులలోని ఆర్అండ్‌బి అతిథి గృహానికి చేరుకుంటారు. 11.05 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ ప్రజలు, ప్రజా ప్రతినిధులతో మాట్లాడి వారి వినతులు స్వీకరిస్తారు. 1.05కు ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ నుంచి బయలుదేరి 1.15కు పులివెందులలోని ఏపీకార్ల్ చేరుకుంటారు. అక్కడ 1.30వరకూ ఉండి క్షేత్రస్థాయి పర్యటన చేస్తారు. 1.30కి ఏపీకార్ల్ నుంచి బయలుదేరి 1.35కు ఏపీకార్ల్ ప్రధాన భవనానికి చేరుకుని న్యూటెక్ బయోసైన్సెస్‌కు శంకుస్థాపన చేస్తారు. అనంతరం ప్రధాన భవనంలో ఐజీ కార్ల్ మీటింగ్‌లో పాల్గొంటారు. 2.35కు ఏపీకార్ల్ నుంచి బయలుదేరి 2.45కు బాకరాపురం హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 2.50కు అక్కడి నుంచి బయలుదేరి 3.05కు వేంపల్లి హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ 3.20వరకూ స్థానిక నేతలతో మాట్లాడుతారు. 3.20కి రోడ్డు మార్గాన బయలుదేరి 3.30కి డా. వైఎస్సార్ స్మారక పార్కుకు చేరుకొని పార్కును ప్రారంభిస్తారు. 3.50కి అక్కడి నుంచి బయలుదేరి 4 గంటలకు వేంపల్లి జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌కు చేరుకుని భవనాల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అక్కడ 4.50 వరకూ విద్యార్థినీ, విద్యార్థులతో ముచ్చటిస్తారు. 4.50కి వేంపల్లి జెడ్పీ స్కూల్ నుంచి బయలుదేరి సాయంత్రం 5 గంటలకు వేంపల్లి హెలీప్యాడ్ చేరుకుంటారు. 5.05కు హెలికాప్టర్‌లో బయలుదేరి 5.15కు ఇడుపులపాయ చేరుకుంటారు. 5.20కి హెలీప్యాడ్ నుంచి బయలుదేరి 5.25కు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఎస్టేట్‌కు చేరుకుని రాత్రి బస చేస్తారు. 8వ తేదీ ఉదయం 8 గంటలకు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఎస్టేట్ నుంచి బయలుదేరి 8.05కు వైఎస్సార్ ఘాట్‌కు చేరుకొని దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నివాళులు అర్పించి ప్రార్థనల్లో పాల్గొంటారు. 8.45కు వైఎస్సార్ ఘాట్ నుంచి బయలుదేరి 8.50కు ఇడుపులపాయలోని హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 8.55కు హెలీకాప్టర్‌లో బయలుదేరి 9.10కి కడప విమానాశ్రయానికి చేరుకుంటారు. 9.20 గంటలకు కడప విమానాశ్రయం నుంచి బయలుదేరి 10.10 గంటలకు గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి 10.20కి రోడ్డు మార్గాన బయలుదేరి ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరుగనున్న వైఎస్సార్‌సీపీ ప్లీనరీలో పాల్గొంటారు.

## మంచి రోజులు వచ్చేశాయ్.. అందరికి శుభాకాంక్షలు: మంత్రి కేటీఆర్



హైదరాబాద్: గ్యాస్ సిలిండర్ ధర పెంపుపై మంత్రి కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'మంచి రోజులు వచ్చేశాయ్.. అందరికి శుభాకాంక్షలు. వంటింటి గ్యాస్ లిండర్ ధరను కేంద్రం మరో రూ.50 పెంచేసింది. సిలిండర్ ధర పెంచి మహిళలకు ప్రధాని మోదీ కానుకగా ఇచ్చేశారు' అని ట్విట్టర్ వేదికగా స్పందించారు.గృహావసరాల కోసం వినియోగించే 14 కేజీల సిలిండర్‌పై కేంద్రం రూ.50 వడ్డించింది. దీంతో హైదరాబాద్‌లో రూ.1055గా ఉన్న గ్యాస్ బండ ధర రూ.1105కు చేరింది. తాజా పెంపుతో ఢిల్లీలో సిలిండర్ ధర రూ.1053కు పెరిగింది. దీంతో పాటు ఐదు కేజీల డొమెస్టిక్ సిలిండర్‌పై మరో రూ.18 భారం మోపింది. పెరిగిన ధరలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించింది.

## తెలంగాణకు మరో భారీ పెట్టుబడి.. స్వాగతించిన మంత్రి కేటీఆర్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతూనే ఉంది. అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు తీవ్ర ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వచ్చింది. ఫ్రెంచ్ కంపెనీ సాఫ్రాన్ గ్రూప్ తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. దీంతో ఫ్రెంచ్ కంపెనీ సాఫ్రాన్ గ్రూప్ నిర్ణయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ స్వాగతించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో మెగా ఏరో ఇంజిన్ ఎంఆర్ఓ ఏర్పాటుకు సాఫ్రాన్ నిర్ణయించిందన్నారు. హైదరాబాద్‌లో సాఫ్రాన్ ఏర్పాటు చేసే ఎంఆర్ఓ ప్రపంచంలోనే పెద్దది అని తెలిపారు. ప్రపంచ స్థాయి సంస్థ భారత్‌లో ఏర్పాటు చేసే మొదటి ఇంజిన్ ఎంఆర్ఓ అని పేర్కొన్నారు. ఎంఆర్ఓ, ఇంజిన్ టెస్ట్ సెల్ పెట్టుబడి దాదాపు రూ. 1,200 కోట్లు అని తెలిపారు. 800 నుంచి 1000 మంది వరకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఏరోస్పేస్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా హైదరాబాద్ మారబోతుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## పెట్టుబడులకు అనువైన వాతావరణం ఏపీలో ఉంది: మంత్రి అమర్‌నాథ్

అమరావతి: పెట్టుబడులకు అనువైన వాతావరణం ఆంధ్రప్రదేశ్‌లో ఉందని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో



మాట్లాడుతూ.. 300 అంశాలను పరిశీలించి కేంద్రం ర్యాంకింగ్స్ ఇచ్చింది, అంతే కాక పారిశ్రామిక వేత్తల ఫీడ్ బ్యాక్ తీసుకున్నారని చెప్పారు. ఏపీ అభివృద్ధిని చూసి ఎల్లో మీడియా ఓర్వలేకపోతోందని, ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం ఆర్భాటాలకే పరిమితమైందని, 4 లక్షల ఉద్యోగాలంటూ యువతను మోసం చేసిన ఘనత వారిదని ధ్వజమెత్తారు.

## ఆ కుట్ర వెనుక పెద్దపెద్ద వ్యక్తుల పాత్ర ఉంది: భూమన

అమరావతి: టీడీపీ ప్రభుత్వ హయాంలో 2016?19 మధ్య పెద్ద కుట్ర జరిగిందని శాసనసభ ఉపసంఘం చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. డేటా చోరీ, పెగసస్, ఫోన్ ట్యాపింగ్ అంశాలపై విచారణ కోసం ఏర్పాటు చేసిన శాసనసభ ఉపసంఘం వెలగపూడిలోని సచివాలయంలో బుధవారం సమావేశమైంది. భేటీ అనంతరం భూమాన మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని వ్యక్తిగత గోప్యత హక్కుకు విరుద్ధంగా చంద్రబాబు ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. దీంతో ప్రజల భద్రతకు కూడా ప్రమాదకరంగా పరిణమించిందన్నారు.టీడీపీకి అనుకూలంగా ఉన్నవారి ఓట్లే ఉంచి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లను తొలగించేందుకు ప్రైవేటు ఏజెన్సీల ద్వారా యత్నించారని చెప్పారు. గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. ప్రజల వ్యక్తిగత డేటా దొంగిలించి అడ్డదారుల్లో రాజకీయ లబ్ధిపొందేందుకు కుట్రపన్నారని చెప్పారు. దీని వెనుక పెద్దపెద్ద వ్యక్తుల పాత్ర కూడా ఉందన్నారు.సేవ మిత్ర యాప్ ద్వారా డేటా చౌర్యం జరిగిందని తెలిపారు. దాదాపు 40 లక్షల ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగింది అని శాసనసభ ఉపసంఘం చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపసంఘం సభ్యులు కోటారు అబ్బయ్యచౌదరి, మద్దాల గిరి, మొండితోక జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విద్యని దూరం చేయొద్దు: జగన్‌కు నారా లోకేష్ లేఖ



అమరావతి: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లేఖ రాశారు. జాతీయ విద్యా విధానం, పాఠశాలల విలీనంతో పేదపిల్లలని ప్రభుత్వ విద్య దూరం చేయొద్దని లేఖలో పేర్కొన్నారు.ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి"ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 117 వల్ల పాఠశాలలు, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణతో నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ బడులు ఇంకా దూరం అవుతున్నాయి. 2 కిలో మీటరు పరిధిలో 3,4,5 తరగతులను అప్పర్ ప్రైమరీ స్కూళ్లలోను, హైస్కూల్స్‌లోను కలపటంవల్ల ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి పూర్తిగా పెరిగిపోయింది. జాతీయ విద్యావిధానం అమలు చేయడం కంటే పాఠశాలలు, ఉపాధ్యాయులని తగ్గించే ఆతృత మీలో కనిపిస్తోంది. ఈ విద్యా విధానం వల్ల ప్రస్తుతం ఉన్న 42 వేల పాఠశాలలు భవిష్యత్తులో 11 వేలకి తగ్గిపోనున్నాయి. బడులు తరలించొద్దంటూ పిల్లలు, వారి తల్లిదండ్రులు రోడ్లు ఎక్కడం మీ దృష్టికి వచ్చే ఉంటుంది. పేదపిల్లలకి ప్రభుత్వ విద్యని దూరం చేసే ఈ నిరంకుశ నిర్ణయాలని వెనక్కి తీసుకోవాలి. " అని లోకేశ్ లేఖలో పేర్కొన్నారు.

## శ్రీశైల దేవస్థాన హుండీ ఆదాయం రూ. 3.69 కోట్లు

భూ కైలాస క్షేత్రం శ్రీశైల మల్లన్నకు భక్తులు మొక్కుబడిగా చెల్లించిన హుండీని బుధవారం లెక్కించారు.28 రోజుల ఆదాయాన్ని లెక్కించినట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నగదు రూపంలో రూ. 3 కోట్ల 69 లక్షల 67 వేలు హుండీలో లభించాయని వెల్లడించారు. అలాగే, 333. 300 గ్రాంల బంగారు,6 కేజీల 710 గ్రాంల వెండి లభించినట్లు తెలిపారు. వీటితోపాటు 2,083 డాలర్ల యూఎస్ డాలర్లు, 195 యూఏఈ దిర్హమ్స్, ఐదు మలేషియా రింగిట్స్, 75 ఇంగ్లాండ్ పౌండ్స్, 80 ఆస్ట్రేలియా డాలర్లను భక్తులు సమర్పించినట్లు అధికారులు పేర్కొన్నారు.

పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ సీసీ కెమెరాల నిఘాలో ఈ హుండీ లెక్కింపు నిర్వహించినట్లు వెల్లడించారు.

## బూస్టర్ డోస్‌పై కేంద్రం కీలక నిర్ణయం

దేశంలో ఫోర్త్ వేవ్ కారణంగా కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. పాజిటివ్ కేసులు వేల సంఖ్యలో నమోదు అవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పాజిటివ్ కేసులు పెరుగుతున్న క్రమంలో కొవిడ్ వ్యాక్సిన్ సెకండ్ డోస్, బూస్టర్ డోస్ మధ్య గ్యాప్‌ను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. డోసుల మధ్య గ్యాప్‌ను ఆరు నెలలకు తగ్గించింది. సెకండ్ డోస్, బూస్టర్ డోస్ మధ్య వ్యవధిని తగ్గించాలని వ్యాక్సినేషన్‌పై సలహా మండలి నేషనల్ టెక్నికల్ అడ్వైజరీ గ్రూప్ ఆన్ ఇమ్యూనైజేషన్ (ఔిండఎ) సూచించింది. ఈ మేరకు తాజాగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం సెకండ్ డోస్‌కు, బూస్టర్ డోస్‌కు మధ్య 9 నెలల గ్యాప్ ఉంది. ఈ గ్యాప్‌ను తాజాగా 6 నెలలు లేదా 26 వారాలకు తగ్గిస్తున్నట్టు కేంద్రం బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది. కాగా, 18-59 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు.. సెకండ్ డోస్ తీసుకున్న ఆరు నెలలు లేదా 26 వారాల తర్వాత ప్రికాషన్ డోసు తీసుకోవచ్చని ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య కార్యదర్శి రాజేష్ భూషణ్.. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు, నిర్వాహకులకు లేఖ ద్వారా తెలిపారు.



# సంపాదకీయం

గురువారం 07-07-2022

## కొత్త కరోనా కేసులతో టెన్షన్

దేశంలో కరోనా మళ్ళీ విజృంభిస్తున్న సూచనలు రోజు రోజుకీ బలపడుతున్నాయి. కేసుల సంఖ్య పెరుగుతున్నకొద్దీ ప్రభుత్వం తరపు నుంచి హెచ్చరికలూ వస్తున్నాయి. విమాన ప్రయాణికులు విధిగా మాస్కులు ధరించాలన్న ఆజ్ఞలు జారీ అయ్యాయి. విమానాల్లోనూ, విమానాశ్రయాల్లోనూ ముఖతొడుగులు విధిగా ధరించాలని లేని పక్షంలో వారిని విమానం ఎక్కకుండా చేస్తామని డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తీవ్ర హెచ్చరిక జారీ చేసింది. నూట మూడు రోజుల తర్వాత మొన్న శనివారం వొక్క రోజునే దేశ వ్యాప్తంగా 8329 కొత్త కేసులు రికార్డయ్యాయని, వీరిలో పది మంది మరణించారని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలియజేసిన సమాచారం ఆందోళన కలిగిస్తున్నది. మృతుల్లో అయిదుగురు కేరళకు, ఇద్దరు ఢిల్లీకి చెందినవారు కాగా, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో ఒక్కొక్కరు చనిపోయారని వెల్లడయ్యింది. దేశం ఇప్పటికి మూడు దశల కరోనా (కొవిడ్ –19)ను ఎదుర్కొన్నది. మూడో దశలో వచ్చిన వొమిక్రాన్ పెద్దగా హాని చేయకుండానే ముగిసిపోయింది. మొదటి రెండు దశల కరోనా మాత్రం అపూర్వ స్థాయి భయోత్పాతాన్ని సృష్టించింది. 2020 మార్చిలో మొదటి విడత కరోనా విరుచుకుపడినప్పుడు మిగతా అన్ని దేశాల మాదిరిగానే మన దేశం కూడా అయోమయ అవస్థలో కూరుకుపోయింది. ఊపిరిలో ప్రవేశించి నవనాడులనూ క్రుంగదీసి అన్ని శారీరక వ్యవస్థలనూ నీరసింపజేసి ఉన్నపళంగా ప్రాణాలను హరింపజేసే ఈకొత్త అంటువ్యాధి అంతు తెలియక ప్రభుత్వం, ప్రజలు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. సమీప భవిష్యత్తులో టీకా గాని, మందు గాని తయారయ్యే అవకాశాలు లేకపోడంతో చెప్పనలవికాని ఆందోళన అలముకొన్నది. ఇప్పుడు తాగాజా తీవ్రస్థాయి కేసులు వొక్క రోజులోనే అదనంగా 4103 వచ్చి చేరాయి. దేశ వ్యాప్తంగా పదిహేడు జిల్లాలలో వ్యాధి తీవ్రంగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఇందులో యేడు కేరళలో, అయిదు మిజోరంలో ఉన్నాయి. ఈ జిల్లాలలో వారానికి 10 శాతం పాజిటివిటీ రేటు నమోదు అవుతున్నది. కరోనా దేశ వైద్య ఆరోగ్య వ్యవస్థను పరీక్షకు పెట్టింది. మందు, మాకు లేక సతమతమవుతున్న దశలో ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రదర్శించిన అత్యుత్సాహం ప్రజలను నానా ఇబ్బందుల పాలు చేసింది. ఆరోగ్యం ప్రధానంగా రాష్ట్రాల అంశం కాగా, కేంద్రం సర్వాధికారాలు చేతిలోకి తీసుకొని 2020 మార్చి 24న దేశ వ్యాప్త తక్షణ కఠిన లాక్‌డౌన్‌ను విధించింది. మొదటి వేవ్ కరోనా తగ్గుముఖం పట్టిందనుకొంటున్న దశలో 2021 జనవరిలో దేశీయ జంట వ్యాక్సిన్ల గురించి ప్రధాని ఘనంగా ప్రకటించారు. కాని అవి ఆశించిన రీతిలో ప్రజలకు అందుబాటులోకి రాలేదు. ఇంతలో 2021 ఏప్రిల్ నుంచి మొదలైన రెండో వేవ్ కరోనా మహోధృతంగా దాడి చేసింది. అవసరమైన మందులు, ఆక్సిజన్ కరవై మధ్యతరగతి, యెగువ మధ్యతరగతి వర్గాలు పడిన బాధలు ఇన్నీ అన్నీ కావు. సాధారణ ప్రజలకు ఏ దిక్కూ లేకపోయింది. ప్రజల బాధల మీద కార్పొరేట్ వైద్యశాలలు సొమ్ము చేసుకొన్న తీరు పరమ జుగుప్స కలిగించింది. రూ. ముప్ఫై లక్షలు వదిలించుకొన్నా ప్రాణాలు దక్కని కేసులు అసంఖ్యాకం. శవాలు గుట్టలు గుట్టలుగా గంగా నదిలో తేలాయంటే యెంత మానవ విషాదం సంభవించిందో ఊహించవచ్చు. విచిత్రంగా మొదట్లో అతిగా వ్యవహరించిన కేంద్రం ఈసారి అయిపు, అడ్రస్ లేకుండాపోయింది. ఢిల్లీ, ముంబై నగరాల్లో కొవిడ్ రూపంలో మృత్యువు గజ్జె కట్టింది. రాష్ట్రాలకు కావలిసినన్ని నిధులు ఇచ్చి వెన్నుతట్టవలసిన కేంద్రం ఆ బాధ్యతను గాలికి వదిలేసింది. 18 సంవత్సరాలు దాటిన వారందరికీ ఉచితంగా టీకాలు వేయించాల్సిన బాధ్యతను కేంద్రం స్వీకరించేలా చేయడానికి సుప్రీంకోర్టు పలు సార్లు జోక్యం చేసుకోవలసివచ్చింది. జనాభాలో ముడొంతులున్న పేదల చేత టీకా కొనిపించి కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేయించడానికి కేంద్రం పడిన తాపత్రయం అంతా ఇంతా కాదు. కొవిడ్ మృతులను వీలైనంత తక్కువగా చూపించడం లోనూ కేంద్రం దుర్బుద్ధి బయటపడింది. మృతులు అయిదారు లక్షలకు మించరని కేంద్రం అంటే ప్రాథమిక ప్రైవేటు గణాంకాలు పదహారు లక్షలన్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇరవై లక్షలని తేల్చింది. ఎన్ని పొరపాట్లు, కప్పదాట్లు జరిగినప్పటికీ టీకాలు వేయించడంలో ఆలస్యంగానైనా చాలా వరకు కృతజ్ఞులం కాగలిగాం. ఇప్పటికి రెండు డోసుల టీకా 70 శాతం మందికి వేసినట్టు తెలుస్తున్నది. ఇంతలోనే మళ్ళీ కేసులు పెరుగుతూ ఉండడం భయం పుట్టించే అంశమే. ఇంక రాదులే అనుకొని జనం మాస్కులు వదిలేశారు. ఇతర జాగ్రతలు మానుకొన్నారు. కేసులు తిరిగి పెరుగుతున్న నేపథ్యంలో మళ్ళీ వాటిని ఆశ్రయించక తప్పదు. అజాగ్రత్తకు అణు మాత్రం తావు ఇవ్వరాదు.

# సునీతకు పులివెందుల టిక్కెట్

కడప, జూలై 6, లోక్‌సభ మాజీ సభ్యుడు, మాజీ మంత్రి వైయస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ విచారణ.. కొన్ని సార్లు వేగంగా.. మరికొన్ని సార్లు నెమ్మదిగా సాగుతోంది. దీంతో అసలు ఈ కేసు విచారణ ఎంత వరకు వచ్చిందంటే... సీబీఐ అధికారులే ఈ కేసుపై క్లియర్ కట్‌గా ఓ సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారనే ఓ టాక్ అయితే ఉమ్మడి కడప జిల్లాలో జోరుగా నడుస్తోంది. అయితే ఈ కేసులో దోషులు బయటపడతారని వివేకా కుమార్తె సునీత కళ్లల్లో ఒత్తులు వేసుకునీ మరీ ఎదురు చూస్తున్నారు. కానీ ఈ కేసు విచారణ మాత్రం నత్తతో పోటీపడి నడుస్తోంది. మరోవైపు వివేకా హత్య కేసులో సీఎం జగన్‌తోపాటు కడప ఎంపీ అవినాష్ రెడ్డి హస్తం ఉందని విపక్ష టీడీపీ ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలకు బలం చేకూర్చేలా వివేకా హత్య అనంతరం పులివెందుల్లో వైయస్ ఫ్యామిలీలోని వారే వర్గాలుగా విడిపోయారని పులివెందులలో జనం చర్చించుకుంటున్నారు. దీంతో గతంలో కడప జిల్లా అనగానే వైయస్ ఫ్యామిలీ గుర్తుకు వచ్చేదని.. నేడు ఆ పరిస్థితి లేదన్న భావన ఆ జిల్లా వాసులలో వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో సీఎం జగన్ చాలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చేది ఎన్నికల సీజన్.. అలాంటి పరిస్థితుల్లో ప్రతిపక్షం టీడీపీ చేస్తున్న ఆరోపణల్లో.... బాబాయ్ గొడ్డలి పోటును.. తమకు అనుకూలంగా మలుచుకునేందుకు సీఎం జగన్ పావులు కదుపుతున్నారని వైసీపీ శ్రేణు?లు అంటున్నారు. ప్రధాన ప్రతిపక్షం సైకిల్ పార్టీకి స్పీడుకు న్ బ్రేకులు వేసేందుకు.. వచ్చే ఎన్నికల్లో పులివెందుల నుంచి వివేకా కుమార్తె సునీతను వైసీపీ అభ్యర్థిగారంగంలోని దింపాలని సీఎం జగన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. 1978 నుంచి పులివెందుల నియోజకవర్గం వైయస్ ఫ్యామిలీకి కంచుకోట అన్న సంగతి తెలిసిందే. వైఎస్ఆర్, ఆయన తరువాత వైయస్ విజయమ్మ, ఇప్పుడు ఆయన కుమారుడు జగన్ ఇక్కడి నుంచి గెలిచి.. అసెంబ్లీలో అడుగు పెట్టిన విషయం విదితమే. అయితే ఈ నియోజకవర్గాన్ని సునీతకు కట్టబెట్టి.. ఇదే జిల్లాలోని జమ్మలమడుగు నుంచి జగన్ రానున్న ఎన్నికల్లో పోటీ చేయాలనుకొంటున్నారని వైసీపీ వర్గాల సమాచారం. సదరు నియోజకవర్గం కూడా వైయస్ ఫ్యామిలీకి కంచుకోటే. ఆ నియోజకవర్గంలో కూడా వైయస్ ఫ్యామిలీకి భారీగా అభిమానులున్నారు. 2019 ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో ప్రతిపక్ష టీడీపీ నేతలు చాలా బలంగా ఉన్నా.. ఫ్యాన్ పార్టీ అభ్యర్థిగా సుధీర్ రెడ్డి విజయకేతనం ఎగురవేశారు. అదీకాక.. మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి.. తొలినాళ్లలో ఇదే నియోజకవర్గంలో వైద్యునిగా పని చేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించిన సంగతి తెలిసిందే. వైయస్ జగన్ చేస్తున్న రాజకీయంలో వైయస్ వివేకా కుమార్తె సునీత చిక్కుతారో లేక తన తండ్రి హత్యకు కారకులైన వారిని న్యాయదేవత సాక్షిగా న్యాయస్థానంలో నిలబెట్టి.. వారికి కఠిన శిక్ష పడేలా చేసి.. తన తండ్రి ఆత్మకు శాంతి చేకూర్చేలా ఆమె.. ఆ దిశగా ప్రయత్నాలు చేస్తారా? అని కడప జిల్లా జిల్లా ప్రజలు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# జనసేనకు దారెటు..?

విజయవాడ, జూలై 6,ఇల్లేమొ దూరం..దారంతా చీకటి....రోడ్డంతా గతుకులు... 2019 ఎన్నికలకు ముందు జనసేనాని పవన్ కల్యాణ్ తరచుగా ఈ డైలాగ్ చెప్పేవారు. ఆ డైలాగ్ తన రాజకీయ ప్రస్థానం సుదీర్ఘంగా సాగాల్సి ఉందన్న అర్థంతో చెప్పినది. అప్పట్లో అది చాలా పాపులర్ అయ్యింది. రాజకీయాలలో ప్రశ్నించడానికి, పిడికిలి బిగించి ప్రశ్నించేందుకు నేనున్నాను అంటూ ఒక బలమైన శక్తిగా రాజకీయ ప్రవేశం చేసిన పవన్ కల్యాణ్.. ఆ ప్రస్థానంలో గమ్యం లేని బాటసారిగా మారిపోయారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. సినిమాల ద్వారా పెద్ద సంఖ్యలో అభిమానులను సంపాదించుకున్న ఆయన రాజకీయ నేతగా ప్రజాభిమానం పొందేందుకు ప్రశ్నించడం ఒక్కటే సరిపోదనీ, ఆ ప్రశ్నలకు సమాధానాలు రాబట్టాలనీ, లేదా తానే స్వయంగా సమాధానం కావాలని తెలుసుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు. తన రాజకీయ లక్ష్యం ఏమిటి? పార్టీని ఏ దిశగా నడిపించదలచుకున్నారు అన్న విషయంలో పవన్ లో ఇప్పటికీ స్పష్టత కానరావడం లేదన్న విమర్శలు ఉన్నాయి.పాచి పోయిపోయిన లడ్లు అంటూ 2019 ఎన్నికల ముందు బీజేపీపై ఘాటు విమర్శలు సంధించిన పవన్ కల్యాణ్ ఎన్నికల ఫలితాల అనంతరం ఆ బీజేపీతోనే జట్టు కట్టడాన్ని ఆయన ఎలా సమర్థించుకుంటారని ప్రశ్నిస్తున్నారు.ఏపీలో బీజేపీ మిత్రపక్షంగా పవన్ కు జరిగిన మేలు ఏమీ లేకున్నా సినిమాలలో హీరోగా ప్రశంసలందుకున్న ఆయన బీజేపీ మిత్రుడిగా మాత్రం కమేడియన్ స్థాయికి రాజకీయాలలో పరిమితమయ్యారని అంటున్నారు. 2014 ఎన్నికలలో తెలుగుదేశం, బీజేపీలకు మద్దతుగా నిలిచిన పవన్ కల్యాణ్ 2019 ఎన్నికల సమయానికి ఒంటరి పోరుకే మద్దతు మొగ్గు చూపారు. అప్పటి రాజకీయ పరిస్థితుల్లో ఆయన నిర్ణయం వైసీపీకి నెత్తిన పాలు పోసింది. ఆ పార్టీని అధికార పీఠంపై కూర్చోబెట్టింది. ఆ తరువాత మూడేళ్లు పవన్ కల్యాణ్ బీజేపీతో మిత్రపక్షంగా ముందుకు సాగారు. 2024 ఎన్నికలలో ప్రభుత్వ ఓటును చీలనివ్వనని ప్రకటించి రాష్ట్రంలో ఎన్నికల పొత్తులకు తెరతీశారు. అయితే ఆ తరువాత కొద్ది రోజులకే.. ఇంత కాలం ఇతర పార్టీలను భుజాన మోశాను ఈ సారి ఆ పార్టీలు తనను భుజాన మోయాలంటూ తన రాజకీయ ఆకాంక్ష ఏమిటన్నది చాటారు.అయితే అంతకు ముందు మూడేళ్ల పాటు బలమైన తన ఇమేజ్ ను, క్యాడర్ ను కేంద్రంలో అధికారంలో ఉన్నదన్న ఒకే ఒక కారణంతో కమలం పార్టీకి దాసోహం చేశారు. జాతీయ స్థాయి పార్టీ అయిన బీజేపీ ప్రాంతీయ పార్టీలతో మైత్రికి సుముఖత వ్యక్తం చేసేది పాము కప్పను మింగినట్ల ఆ జాతీయ పార్టీలను ఆక్రమించడానికే తప్ప వాటి అభివృద్ధికి దోహదపడేందుకు కాదన్న వాస్తవాన్ని గ్రహించడంలో పవన్ విఫలం అయ్యారు. 2019 ఎన్నికలలో కేవలం ఒకే ఒక్క స్థానంలో విజయం సాధించిన ఆ పార్టీకి కమలం పార్టీ ఎందుకు ప్రాధాన్యత ఇస్తుందన్న విషయాన్ని గ్రహించలేకపోయారు. సరే ఎప్పుడైతే ఆయన బీజేపీ– జనసేన కూటమి సీఎం అభ్యర్థిగా తనను తాను ప్రకటించుకున్నారో అప్పుడే బీజేపీ ఆయనను దూరం పెట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.దీంతో ఇప్పుడు గతంలో తాను చేసినది రాజకీయ తప్పిదమని బయటకు చెప్పలేక, లోపల దాచుకోలేక మింగలేక, కక్కలేక సతమతమౌతున్నారు. పవన్ రాజకీయ నిర్ణయాలు స్థిరంగా ఉండవని ఆయనపై తొలి నుంచీ ఒక ముద్ర ఉంది. ఇన్నేళ్ల తరువాత అంటే ఆయన జనసేన పార్టీని స్థాపించిన ఇంత కాలం తరువాత కూడా అది అలాగే కొనసాగుతోంది.అందుకు తగ్గట్టే ఆయన ప్రసంగాలూ ఉంటున్నాయి. ముఖ్యమంత్రి కావడం తన లక్ష్యం కాదని చెబుతూనే జనం కోరుకుంటే అవుతాను అంటారాయన. ఒంటరిగా ఎన్నికల బరిలోకి దిగి జనసేన అధికారం చేజిక్కించుకునేంత సీన్ లేదని గ్రహించడం వల్లనే తాజాగా పలు సందర్భాలలో ఓట్ల కోసం పుట్టిన పార్టీ జనసేన కాదు అని ఆయనే చెబుతుంటే ఎవరు మాత్రం ఆయన పార్టీకి ఓట్లు వేయాలనుకుంటారు. ప్రశ్నిస్తా, సమస్యల పరిష్కారానికి పాటు పడతా అంటే రాజకీయ పార్టీ కాకుండా ఒక స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఉండాల్సింది అని ఆయన పార్టీలో క్రియాశీలంగా తిరుగుతున్న కార్యకర్తలే ఇప్పుడు ఆయనను నిందిస్తున్నారు

# రూట్ మ్యాప్ మారుస్తున్నకమలం



విజయవాడ, జూలై 6, ఆంధ్రప్రదేశ్ లొ బిజెపి రూట్ మ్యాప్ మారినట్టు కనిపిస్తుంది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నడవాల్సిన బిజెపి రూట్లో చిరు స్పీడ్ బ్రేకర్ నిలిచింది. అసలు బిజెపి ఏపీలో తానే మార్గ సూచి అని ఇంత కాలం చెప్పుకుంటూ వస్తున్న పవన్ కల్యాణ్ కు చిరు రూపంలో కమలం పార్టీ చెక్ పెట్టింది. చడీ చప్పుడూ లేకుండా మెగా స్టార్ ను తీసుకువచ్చి తెరముందు నిలిపింది.రాజకీయాల నుంచి తెర మరుగై పోయి వెండి తెరపై వెలుగొందితే చాలని అనుకుంటున్న చిరంజీవిని భీమవరంలో అల్లూరి సభకు ఆహ్వానించి మోడీతో వేదికపై కూర్చో పెట్టడం ద్వారా రాష్ట్రంలో కొత్త రాజకీయ చర్చకు తెరలేచింది. రాష్ట్రంలో బీజేపీ, జనసేన చెట్టా పట్టాలు వేసుకుని నడుస్తున్నాయని అంతా భావిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన, అందునా ప్రధాని మోడీ హాజరైన కార్యక్రమానికి జనసేనానికి కనీసం ఆహ్వానం కూడా పంపకుండా అవమానించడమే కాకుండా... ఆయన సోదరుడిని ప్రత్యేకంగా ఆహ్వానించి మోడీతో వేదికపై కూర్చోబెట్టి రాచమర్యాదలు చేయడం చూస్తుంటే.. ఇక పవన్ కల్యాణ్..కమలం పార్టీల మధ్య సఖ్యత చెడినట్లేనని పరిశీలకులు సైతం విశ్లేషిస్తున్నారు. అదే సమయంలో ఇంత కాలం రహస్య మైత్రిగా సాగుతూ వచ్చిన బీజేపీ, వైసీపీ బంధం ఇకపై బహిరంగమేనని కూడా సూత్రీకరిస్తున్నారు. చిరంజీవిని అల్లూరి విగ్రహావిష్కరణకు ఆహ్వానించి ప్రత్యేక గౌరవం ఇవ్వడానికి స్కెచ్ చాలా కాలం కిందటే మొదలై ఇప్పటికి తెరమీదకు వచ్చిందని విశ్లేషకులు అంటున్నారు. సినిమా టికెట్ల వ్యవహారంలో ఒక వైపు జనసేనాని సినిమా భీమ్లానాయక్ కు నష్టం వాటిల్లే విధంగా చర్యలు తీసుకుంటూనే.. ఆ సినిమాను మినహాయించి మిగిలిన సినిమాల విడుదల సమయానికి టికెట్ల రేట్ల పెంపునకు అనుమతిచ్చేందుకు జరిపిన చర్చలలో చిరంజీవి పాల్గొన్న సమయంలోనే ఆయనను రాజకీయ రంగ ప్రవేశానికి సిద్ధం చేయడం మొదలైందని పరిశీలకులు అంటున్నారు.ఇప్పటికి అది ఒక రూపుదాల్చిందనీ, చిరంజీవి కమలం గూటికి చేరడం, ఏపీలో ఆ పార్టీ తరఫున క్రియాశీలంగా పని చేయడం దాదాపు ఖరారైందని చెబుతున్నారు. మొత్తం మీద ఇంత కాలం బీజేపీ పవన్ తొ మైండ్ గేమ్ ఆడుతూ వచ్చిందనీ, మిత్ర పక్షం అంటూ జనసేనతో కలిసి నడుస్తున్నట్లు కనిపిస్తూ అధికార వైసీపీకి అన్ని విధాలుగా అండగా నిలిచిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఇక వైసీపీతో మైత్రిని బహిర్గతం చేయడం, జనసేనానికి గుడ్ బై చెప్పడం లాంఛనమే అని అంటున్నారు.అయితే ఏపీ బీజేపీలోనే చిరంజీవి విషయంలో అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయని కమలం శ్రేణులు అంటున్నాయి. గతంలో ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసి పదవులు పొంది.. ఆ పదవీ కాలం పూర్తవ్వగానే సినిమాలే నా ప్రపంచం అంటూ వెళ్లిపోయిన చిరంజీవిని దగ్గరకు తీయడం వల్ల బీజేపీ ఇమేజ్ దెబ్బతింటుందని వారు అంటున్నారు. ఏది ఏమైనా జనసేన బీజేపీ మైత్రికి రోజులు దగ్గపడ్డాయన్నది మాత్రం ఖాయమైనట్లేనని రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది.

## సముద్రంలో గల్లంతయిన మత్స్య కారులను సురక్షితంగా తీరం చేర్చేందుకు అధికార యంత్రాంగం కసరత్తు

మచిలీపట్నంబందరు మండలం క్యాంబెల్ పేటకు కు చెందిన నలుగురు మత్స్యకారులు శనివారం వేటకై సముద్రంలోకి వెళ్ళగా , వారు తీసుకెళ్లిన బోటు రిపేరు కావడంతో వారిని వెతకడానికి వెళ్లగా వారి సమాచారం తెలియకపోవడంతో బోట్ యజమాని, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా యంత్రాంగం సంరక్షణ చర్యలు ప్రారంభించింది. కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా టికప్పుడు సిబ్బందికి సూచనలు చేస్తూ, వారిని ఏ విధంగా సురక్షితంగా బయటికి తీసుకురావాలో దిశా నిర్దేశం చేస్తున్నారు. మచిలీపట్నం లోని ఆర్డీవో కార్యాలయం నందు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసారు. అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకట రామాంజనేయులు, ఆర్డీవో కిషోర్, బందరు డి.ఎస్.పి మాసూం భాష, వివిధ శాఖల అధికారులు వారికి సంబంధించిన సమాచారం కోసం ఏ విధమైన చర్యలు చేపట్టాలో ప్రణాళికల రూపొందిస్తున్నారు .వివరాల్లోనికి వెళితే బందరు మండలం క్యాం బెల్ పేటకు చెందిన నలుగురు మత్స్యకారులు శనివారం ఉదయం సముద్రంలోనికి చేపల వేటకు వెళ్ళగా, వారు వెళ్ళిన బోట్ యొక్క మోటార్ రిపేర్ కావడంతో బయటికి వచ్చే మార్గం లేదని బోట్ యజమానికి, కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా తెలిపారు.

# బాబుగారి చాదస్తం... మరీనూ...

గుంటూరు, జూలై 6, చంద్రబాబు బాగా ఓపిక ఉన్న నేత. అప్పుడప్పుడు సహనం కోల్పోయినా రాజకీయాల్లో దూరాలోచన చేయగలిగిన లీడర్ గా పేరుంది. అదీ జగన్ విషయంలోనే ఆయన బరస్ట్ అవుతారు. మరే విషయంలోనూ ఆయన ఇంచ్ కూడా ఫ్రస్టేషన్ చూపించరు. అది బీజేపీ విషయంలో కావచ్చు. ఇతర పార్టీల పైన కావచ్చు. కాంగ్రెస్, బీజేపీలను



విమర్శించడం చంద్రబాబు ఎప్పుడో మానేశారు. ఇప్పుడు వైసీపీని ఒంటరి చేసి తాను తిరిగి సీఎం గద్దెనెక్కడమే ఏకైక లక్ష్యం. అయితే వయసు ప్రభావం చంద్రబాబులో అప్పుడప్పుడు కన్పిస్తుంది. అంతా తన వల్లే జరిగిందన్న భ్రమను కల్పించే ప్రయత్నంలో అప్పుడప్పుడు ఆయన అభాసుపాలవుతున్నారు కూడా. అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహాన్ని తానే పెట్టమని చెప్పాననడం ఈ కోవలోకి చెందినదే. ప్రజలకు రూఢీగా తెలిసిన విషయాన్ని కూడా ఆయన అలవోకగా చెప్పేస్తారు. అందువల్లనే పెద్దాయనపై సోషల్ మీడియాలో ఎక్కువగా సెటైర్లు వినిపిస్తుంటాయి. అక్కడ క్షత్రియ సమాజం అల్లూరి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకు మూడు కోట్ల రూపాయలను వెచ్చించింది. అయితే దీనిని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా హైజాక్ చేసింది. రాష్ట్రంలో ఉన్న అధికారంలో ఉన్న వైసీపీ ఎటూ తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తుంది. కానీ చంద్రబాబు మాత్రం అల్లూరి విగ్రహం ఐడియా తానే ఇచ్చానని చె?ప్పి మరోసారి నవ్వుల పాలయ్యారు. చంద్రబాబు సమర్థత అందరికీ తెలిసిందే. కొంత ముందు చూపు ఉన్న నేత. అందులో తన స్వార్థం ఉన్నా అది పైకి కన్పించకుండా అబివృద్ధిని మాత్రం చేస్తారని ఆయన ప్రత్యర్థులు సయితం అంగీకరిస్తారు. ఇక రాష్ట్రం విడిపోయి ఎనిమిదేళ్లు కావస్తున్నా హైదరాబాద్ జంట నగరాలను అభివృద్ధి చేసింది తానేనని అవకాశమొచ్చిన ప్రతి సారీ చెప్పుకుంటారు. దానిని ఎవరూ కాదనరు. అందులో వాస్తవం ఉంది. కాని, పదే పదే చెప్పకోవడంతో చంద్రబాబును అనేకమంది చాదస్తపు నేతగా చూస్తారనడం కూడా అంతే వాస్తవం. అధికారంలో ఉన్నప్పుడు.... ఇక అమరావతి రాజధాని విషయంలోనూ గొప్పులు చెప్పుకుని తిప్పల పాలవుతుంటారు చంద్రబాబు. రాజధానిని మరో సింగపూర్ గా మారుస్తారంటారు. దేశంలోనే ఏపీని అగ్రస్థానంలో నిలబెడతారంటారు. అధికారంలోకి వచ్చినప్పుడు అవన్నీ మర్చి పోతారు. తాను చేయాల్సిన పనులు మాత్రమే చేస్తుంటారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబును జనం అతి దగ్గరగా గమనించారు. ఆయన ఇప్పుడు ఎన్ని చెప్పుకున్నా చాదస్తంగానే చూస్తారు తప్ప నమ్మరన్నది విశ్లేషకుల మాట. చంద్రబాబు మాత్రం ఇవేమీ పట్టించుకోరు. తాను చెప్పదలచుకున్న మాటను నేరుగా చెప్పేస్తారు. అప్పుడప్పుడు అభాసుపాలవుతుంటారు. అల్లూరి విగ్రహం సంఘటన మాదిరిగానే

## బెజవాడలో కుళ్ళిన మటన్ అమ్మకాలు..

విజయవాడ, జూలై 6, కొంతమందికి మటన్, చికెన్ ఇంట్లో వండకపోతే కుదరదు. ముద్ద దిగదు. అయితే మనం తినేది అసలు మంచి మటనేనా, కుళ్లిందా అని తెలుసుకోవడం చాలా కష్టం. సాధారణంగా ముదురు మటన్ వాసన రాదు. తోక చిన్నగా ఉంటే లేతది అని.. తోక పెద్దగా ఉంటే ముదురు మటన్ అంటారు. కానీ మటన్ షాపు వాళ్లు తోకలు లేకుండానే మటన్ తెస్తుంటారు. కాస్త తక్కువ ధరకు దొరుకుతుంది కదాని కొనేసి ఇంటికి తీసికెళ్ళి మసాలా దట్టించి వండి లాగించేస్తారు. కుళ్ళిన మటన్ తింటే అనారోగ్యం గ్యారంటీ. విజయవాడ నగరంలో భారీగా కుళ్ళిన మటన్ అమ్మకాలు సాగిస్తున్నారు మటన్ షాపు యజమానులు. తనిఖీల్లో కేజీల కొద్దీ పురుగుపట్టిన మాంసం బయట పడడంతో వినియోగదారులు అవాక్కయ్యారు. పబ్లిక్ ఆరోగ్యాలతో వ్యాపారం చేస్తున్న వ్యాపారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కుళ్ళిన మాంసాన్ని కొని మార్కెట్ లో అమ్మి సొమ్ము చేసుకుంటున్న వ్యాపారుల తీరుపై జనం మండిపడుతున్నారు. డబ్బుల కోసం పాడైన పురుగుపట్టిన మాంసాన్ని విక్రయిస్తున్నారు. ఇంటి వద్ద గోనె సంచులలో ధర్మకోల్ బాక్స్ లలో సుమారు 100 కేజీల గొర్రె మరియు మేక మాంసము నిల్వను పట్టుకున్నారు అధికారులు. రాణి గారి తోట, భూపేష్ గుప్తా నగర్ వాటర్ ప్లాంట్ వద్ద విక్రయాలు చేస్తున్నవారిని శ్రీహరి మాణిక్యం రాము తండ్రి ఓబేశ్వరరావుగా అధికారులు గుర్తించారు. నిల్వ ఉంచిన మాంసాన్ని స్వాదిన పరచుకొని దానిపై బ్లీచింగ్ చల్లి నిర్వీర్యం చేసి గోతిలో పూడ్చేశారు అధికారులు. ఈ మాంసపు పదార్థములు వినుకొండ సంతలో చనిపోయిన గొర్రెలుగా గుర్తించారు. అక్కడ చనిపోయిన గొర్రెలను ప్రేగులను తొలగించి శుభ్రంగా శుభ్రపరచి పొట్టలో ఐస్ వేసి విజయవాడకు తీసుకుని వచ్చి అమ్మేస్తున్నాడా వ్యాపారి. పూర్తిగా కుళ్ళిపోయిన, పురుగులు పట్టిన మాంసంగా నిర్ధారించారు. సంతలో చనిపోయిన గొర్రెలను సుమారు రూ. 1500/– నుండి 2000/– చొప్పున కొనుగోలు చేస్తారు వ్యాపారులు. వాటిని నగరానికి తరలించి ఇక్కడ మార్కెట్లో కేజీ రూ.800/– చొప్పున అమ్మకాలు చేస్తూ ఎడాపెడా అమ్మేస్తున్నారు. కృష్ణలంక రాణిగారి తోటలోని 5 షాపుల వారికి ఇటువంటి మాంసము విక్రయాలు చేస్తున్నట్లు విచారణలో చెప్పారు వ్యాపారులు. దీంతో అధికారులువ వారిపై కేసులు నమోదుచేశారు.



# విశాఖలో మత్తు ముఠాలు

విశాఖపట్టణం, జూలై 6, శతకోటి దరిద్రాలకు అనంత కోటి మార్గాలు అన్నట్టు.. విశాఖలో మత్తు ముఠాలు బరితెగిస్తున్నాయి. విద్యార్థులు యువకులు టార్గెట్గా చేసుకుని.. మత్తు సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నాయి. నగర పరిధిలో పోలీసు నిగా పెరగడంతో.. వారి కంట పడకుండా ఉండేందుకు సరికొత్త అస్త్రాలను వినియోగిస్తున్నారు. బిర్యానీ ప్యాక్ చేసే కవర్లలోను, ఆన్లైన్ పార్సల్ మాదిరిగా ప్యాకింగ్ లో పెట్టి? మూడో కంటికి తెలియకుండా గంజాయిని అమ్మేస్తున్నారు. హ్యాండ్ టు హ్యాండ్ సేల్స్ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంతకీ వాళ్ళ నెట్వర్క్ ఎలా సాగిపోతోంది..?అభివృద్ధిలో శరవేగంగా దూసుకుపోతున్న విశాఖలో.. నేరాలు కూడా అదే స్థాయిలో నమోదవుతున్నాయి. పోలీసులు ఎంత నిఘా పెట్టిన.. మరింతమంది మి అరెస్ట్ చేసి జైలుకి పంపించినా నిత్యం ఏదో ఒక చోట నెరగాళ్లు రెచ్చిపోతూనే ఉన్నారు. యువకులు విద్యార్థులు టార్గెట్గా చేసుకొని.. మత్తు ముఠా లు బరితెగిస్తున్నాయి. చాప కింద నెలల గంజాయి సప్లై ని సాగించి.. యువతను మత్తులో ముంచెత్తుతున్నారు కొంతమంది కేటుగాళ్లు. రోజుకో సరికొత్త మార్గాలను అన్వేషిస్తూ.. గంజాయిని సప్లై చేసేస్తున్నారు. చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో గంజాయిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.విశాఖ నగర పరిధిలో.. డ్రగ్స్ గంజాయి పై పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి.. నిఘా పెంచడంతో సరికొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు కేటుగాళు ళ . పోలీసులు, నిఘా వర్గాలకు చిక్కకుండా.. ఆహార పదార్థాలు మాదిరిగా పార్సిల్ చేసి అమ్మేస్తున్నారు. బిర్యానీ కర్రీస్ ప్యాకింగ్ చేసే.. అల్యూమినియం ఫాయిల్ కవర్లను గంజాయి సేల్ కోసం విచ్చలవిడిగా వినియోగించేస్తున్నారు. మరికొందరు ఏకంగా కొరియర్ పార్సెల్ మాదిరిగా.. గంజాయి ప్యాక్ హ్యాండ్ టు హ్యాండ్ సప్లై చేసేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఎక్విప్మెంట్ నే ఇంట్లో పెట్టుకుని.. ప్యాకెట్లు తయారు చేసేస్తున్నారు.గంజాయి రవాణాపై కుపి లాగిన టాస్క్ పోర్స్ పోలీసులకు.. రెండు వేరు వేరు చోట్ల యువకులు పట్టుబడ్డారు. ఆరా తీసేసరికి షాపింగ్ కు గురి చేసే వ్యవహారాలు



బయటపడ్డాయి. ఎంవిపి కాలనీ రైతు బజార్ ప్రాంతంలో.. గంజాయి అమ్మకాలు చేస్తున్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు మాటు వేశారు. కటారి చెన్నకేశవ, గాలి విష్ణువర్ధన్ అనే ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని విచారించారు. దీంతో ఓ ఇంట్లో.. సోదాలు చేసేసరికి అల్యూమినియం ఫాయిల్ కవర్లలో ప్యాక్ చేసిన 113 ప్యాకెట్లు గుర్తించారు. 60 నుంచి 70 గ్రాములు చొప్పున గంజాయిని ఆ ప్యాకెట్లలో ప్యాక్ చేసి అమ్మకాలు చేస్తున్నట్టు గుర్తించారు పోలీసులు. వాటితోపాటు తూనిక మిషన్, ప్యాకింగ్ చేసే మరో మెషిన్ తో పాటు కర్రీస్ బిర్యానీ ప్యాకింగ్ చేసే అల్యూమినియం ఫాయిల్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ఆ మరుసటి రోజే మద్దిల పాలెం చైతన్య నగర్ లో.. గుర్రం నాగేశ్వరరావు రాయుడు అనే యువకుడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. విచారించారు. దీంతో ఆన్లైన్ ప్యాకింగ్ తరహాలో గంజాయిని ప్యాక్ చేసి అమ్ముతున్నట్టు గుర్తించారు. నాగేశ్వరావు రాయుడు గంజాయి ప్యాకెట్ల అమ్మకాల కోసం ఏకంగా ఓ కుటీర పరిశ్రమలా పెట్టుకున్నాడు. ఆన్లైన్ లో వాక్యూమ్ సీలింగ్ మిషన్ ను కొనుగోలు చేసి, బాబు రాపర్స్ ఎన్విలప్స్ సిద్ధం చేసుకున్నాడు. ట్రాన్స్పరెంట్ కావాలని కూడా వినియోగించి ఆన్లైన్ ప్యాకింగ్ లో తరహాలో పెట్టి గంజాయిని అమ్మేస్తున్నాడు. గంజాయి వాసన రాకుండా ఉండేందుకు.. ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. ప్యాకింగ్ లో ఉన్న గాలిని ప్రత్యేక యంత్రం ద్వారా తీసేస్తున్నాడు.ఇలా వాసన, అనుమానం రాకుండా ప్యాక్ చేసిన గంజాయిని.. నగరంలోని యువకులు విద్యార్థులు టార్గెట్గా చేసుకొని అమ్మేస్తున్నారు ఈ కేటు గాళ్లు. గతంలో కాలేజీ చదువుకున్న విద్యార్థులు కస్టమర్లు గా.. స్నేహితులే అమ్మకందారులుగా ఉంటూ మొత్తం నెట్వర్క్ నడిపించేస్తున్నారు. ఒక్కో ప్యాకెట్ లో 60 నుంచి 70 గ్రాముల గంజాయిని పెట్టి.. ఒక్కొక్క ప్యాకెట్ వెయ్యి రూపాయలు చొప్పున అమ్మేస్తున్నారు. కిలో గంజాయిని 3 నుంచి ఐదు వేలకు కొనుగోలు చేసి.. వాడిని ప్యాకెట్ల రూపంలో మార్చి 15 నుంచి 20వేలకు అమ్మకాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. నమ్మకం పరిచయం ఉన్నవారికి మాత్రమే గంజాయి సప్లై చేస్తున్న ఈ కేటుగాళ్లు.. వారి ద్వారానే కొత్త వారి కూడా నెట్వర్క్ లో లాగుతున్నారు. కొంతమంది అయితే.. కస్టమర్ సెల్లర్ పరిచయం కాకుండా.. మధ్యవర్తిగా ఉంటూ కాన్ఫరెన్స్ కాల్ పెట్టి మరీ గంజాయిని సేల్ చేసేస్తున్నారు. చెప్పినచోట తీసుకెళ్లి గంజాయి ప్యాకెట్లు ఇచ్చేందుకు.. మరి కొంతమంది యువకులకు ఎరవేసి డైలీ వేతనం లా చెల్లింపులు చేస్తున్నారని అంటున్నారు ద్వారకా ఏసీపీ మూర్తి.మత్తు ముఠాలు అన్వేషిస్తున్న సరికొత్త మార్గాలకు చెక్ చెప్పేలా విశాఖ సిపి శ్రీకాంత్ ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్తున్నారు. టాస్క్ ఫోర్స్ పోలీసులకు ఫుల్ పవర్స్ కల్పిస్తూ.. మరింత బలోపేతం చేస్తున్నారు. సరికొత్త టెక్నాలజీ తో మత్తు ముఠాలను ట్రాక్ చేసే పనిలో పడ్డారు పోలీసులు. యువత, విద్యార్థులు ఈ మత్తు మాఫియా చేతుల్లో పడి జీవితం నాశనం చేసుకోవద్దని సూచిస్తున్నారు. విశాఖను మత్తు రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు తమకు సహకరించాలని కోరుతున్నారు విశాఖ సీపీ శ్రీకాంత్. ఇప్పటికైనా యువత మేలుకోవాలి. పోలీసులు చేస్తున్న ప్రయత్నానికి చేయి కలపాలి. ఇటువంటి మత్తు ముఠా ల భరతం పట్టి విశాఖను మత్తు రహిత నగరంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది.

# మున్సిపల్ కార్మికుల ముందస్తు ఆందోళన

## బద్వేలులో భారీ ప్రదర్శన

బద్వేలు మున్సిపాలిటీ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం జూలై 11 నుండి జరిగే రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె జయప్రదం కొరకు సన్నాహంగా కార్మిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి కె.నాగేంద్రబాబు సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, సిఐటియు సీనియర్ నాయకులు షేక్ ఖాదర్ హుస్సేన్,నాయకులు వి.రామయ్య, ఏఐటియుసి పట్టణ అధ్యక్షులు ఈ. నాగేష్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు ఎం. మల్లికార్జున, వెంకటసుబ్బయ్య, వెంకటరెడ్డి,నరసయ్య, బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పట్టణ అధ్యక్షులు గంటా శ్రీనివాసులు, కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాలహరి, ప్రధాన కార్యదర్శి కాలువ శివకుమార్,నాయకులు దియ్యాల దేవమ్మ,డి.నాగేంద్రబాబు,యన్.సత్యరాజు,బి.ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ డిఎస్పీగా శ్రీనివాసులు ఎంపిక

## సంతోషం వ్యక్తం చేస్తున్న గోపవరం ప్రజలు

బద్వేలు గోపవరం మండలం బ్రాహ్మణపల్లి పంచాయతీ ఓబుల రెడ్డి నగర్ ఎస్సీ కాలనీకి చెందిన వల్లం శ్రీనివాసులు గ్రూప్ 1లో విజేతగా నిలిచారు ఎక్సైజ్ డిఎస్పీగా ఎంపికయ్యారు నరసింహులు లక్ష్మమ్మ కుమారుడైన శ్రీనివాసులు 2012 లో ఎస్ జి టి ఉపాధ్యాయుడిగా పొద్దుటూరు లో పని చేస్తున్నారు ఉపాధ్యాయ వృత్తి చేస్తూనే గ్రూప్ వన్ పరీక్షకు సిద్ధమయ్యారు ఆ పరీక్షల్లో మంచి ర్యాంక్ సాధించి ఇప్పుడు ఎక్సైజ్ డిఎస్పీగా ఎంపికయ్యారు శ్రీనివాసులు తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు కుమారుడు శ్రీనివాసులు డిఎస్పీగా ఎంపిక కావడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి మండల వ్యాప్తంగా ప్రజలు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# వరండా కూలి వ్యక్తి మృతి

## భార్యా కుమార్తెలకు తీవ్రగాయాలు

దేవరపల్లిష తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో వరండా కూలి మీద పడటంతో వరండా క్రింద వున్న లక్ష్మణ రావు (69) అక్కడికి అక్కడే మరణించారు. లక్ష్మణ రావు భార్య నాగమణి, కుమార్తె రాణి లకు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికుల సహాయంతో వరండా తొలగించగా లక్ష్మణరావు మృతి చెంది ఉన్నారు. తీవ్ర గాయాలతో ఉన్న తల్లీ కూతురును ప్రాణాలతో రక్షించారు. 108 మరియు తెలుగుదేశం పార్టీ కు చెందిన అంబులెన్స్ లలో అత్యవసర చికిత్స కోసం క్షత గాత్రులను కొయ్యలగూడెం వైద్య శాలకు తరలించారు

# పర్యాటక కేంద్రంగా గండికోట

కడప, జూలై 6,రాజులు పోయినా, రాజ్యాలు పోయినా?వారికి గుర్తుగా ఉన్న గండికోట మాత్రం మిగిలే ఉంది. శ్రీకృష్ణదేవరాయుల కాలంలో ఓ వెలుగు వెలిగిన ఈకోట దాదాపు ఐదు దశాబ్దాలపాటు నాలుగు సామ్రాజ్యాలకు వెన్నుదన్నుగా? హిందూ, ముస్లిం సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా విరాజిల్లింది. శతాబ్దాల కాలంనాటి శిల్పకళా సంపదకు నిలువెత్తు రూపంగా నిలిచిన ఈ గండికోట కాకతీయుల పాలనలోనూ, సకల కళా వైభవంతోనూ అలరారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లా,జమ్మలమడుగు తాలూకాలో పెన్నానది ఒడ్డున గల ఒక చిన్న గ్రామమే గండికోట.. ఇక్కడి ఎర్రమల పర్వత శ్రేణినే గండికోట కొండలని కూడా అంటారు.ఎర్రమల పర్వత శ్రేణికి, పర్వత పాదంలో ప్రవహించే పెన్నా నదికి మధ్య ఏర్పడిన గండి మూలంగా ఈ కోటకు గండికోట అనే పేరు వచ్చినట్లు స్పష్టం అవుతున్నది. ఈ ఇరుకు లోయలో నది వెడల్పు 300 అడుగులకు మించదు. ఇక్కడి లోయ సుందర దృశ్యం వర్ణనాతీతం. దట్టమైన అడవులు, మనోహరంగా కనిపించే భూతలం మధ్య ఎంతటి బలమైన శత్రువుదాడినైనా ఎదుర్కొనడానికి ఈ కోట అనువుగా ఉంది. చుట్టూ లోతైన లోయలతో, ఎర్రటి గ్రానైట్ శిలలతో ఏర్పడిన దుర్భేధ్యమైన కొండలతో, 300 అడుగుల దిగువన పడమర, ఉత్తర దిశలలో ప్రవహించే పెన్నా నదితో, కోట లోపలి వారికి బలమైన, సహజసిద్ధమైన రక్షణ కవచంలా ఉండేదని పురాణాలు చెబుతున్నాయి. గండికోట ప్రాకారంలోని కొంత భాగం వృత్తాకారంలో ఉంటుంది. కోట చుట్టుకొలత దాదాపు ఐదు మైళ్ళుంటుంది. కోట ముఖద్వారానికి ఎత్తైన కొయ్య తలుపులు ఇనుప రేకుతో తాపడం చేయబడి, ఆ తలుపులపై ఇనుప సూది మేకులను ఏర్పాటు చేశారు. కోట ప్రాకారం ఎర్రటి నున్నని శాణపు రాళ్ళతో నిర్మించారు. కొండ రాతి పై పునాదులు లేకుండా గోడలు నిర్మించారు. ఈ గోడలు 10 నుండి 13 మీటర్ల ఎత్తున్నాయి. చతురస్రాకారంలోనుదీర్ఘ చతురస్రాకారంలోను 40 బురుజులున్నాయి. గోడ పైభాగాన సైనికుల సంచారం కోసం 5 మీటర్ల వెడల్పుతో బాట ఉంది. కోట అంతర్భాగంలో మాధవరాయ, రంగనాథ ఆలయాలున్నాయి. ముస్లిం నవాబుల కాలంలో ఈ ఆలయాలను ధ్వంసం చేశారని నానుడి. ఆనాటి శిథిల శిల్పాలు ఇప్పటికీ మనకు దర్శనమిస్తాయి. మీర్ జుమ్లా జామా మసీదును సుందరంగా నిర్మించారు. కోటలో పెద్ద ధాన్యాగారము, మందుగుండు సామాగ్రి గిడ్డంగి, పావురాల గోపురం, మీనార్లు ముఖ్యమైన కట్టడాలు. అంతే కాక జైలు, రంగ్ మహల్ ఉన్నాయి. నీటి వసతి కోసం రాజుల చెరువు, కత్తుల కోనేరు, ఇంకా చాలా చెరువులు, బావులున్నాయి. భూమి అడుగున గొట్టం ద్వారా ఏర్పరచిన నీటి సదుపాయం ఇక్కడి ప్రత్యేకత.గతంలో ఈ కోటలో సుందరమైన, ఆహ్లాదకరమైన ఉద్యానవనాలు, తోటలు ఉండేవి. పెమ్మసాని నాయకులు గండికోటను జనరంజకంగా పాలించినట్లు ప్రతీతి. ఇప్పుడు గండికోటలోని శిథిలాలు, మిగిలి ఉన్న కట్టడాలు ఈ కోట గత వైభవానికి ప్రతీకలుగా నిలిచి ఉన్నాయి. గండికోట జమ్మలమడుగు నుంచి పడమరగా దాదాపు ఆరు మైళ్ళ దూరంలో ఒక పర్వత శ్రేణిపై ఉంది. పెన్నా నదీ ప్రవాహం ఇక్కడి కొండల మధ్య లోతైన గండిని ఏర్పరచడం వల్ల ఈ కోటకు గండికోట అని పేరు వచ్చింది. రెండు మూడు వందల అడుగుల ఎత్తున నిటారుగా ఉండే ఇసుకరాతి కొండల గుండా పెన్నా నదీ ప్రవాహం సాగే నాలుగు మైళ్ళ పొడవునా ఈ గండి ఏర్పడి ఉంటుంది. నదికి దక్షిణతీరాన ఉవ్వెత్తున ఎగసిన కొండల మీద బ్రహ్మాండమైన రక్షణ గోడలున్నాయి. ఇక్కడ చూడదగిన ప్రదేశాల విషయానికి వస్తే? గండికోటలోపల ఉండే మాధవరాయ ఆలయం, రంగనాథ ఆలయాలు చెప్పుకోదగ్గవి. మాధవరాయ ఆలయం గురించి మొట్టమొదటి ప్రస్తావన క్రీ.శ. పదహారవ శతాబ్దానికి చెందిన శాసనాలలో కనిపిస్తుంది. ఆలయంలో మనకు కనిపించే శిల్ప కళా లక్షణాలు, ఆలయనిర్మాణశైలిని బట్టి చూసినా ఆలయ నిర్మాణం అదే కాలంలో జరిగినట్లు తెలుస్తోంది. ఆలయ నిర్మాణాన్నీ, అందలి శిల్పకళారీతుల్నీ, వాటి లక్షణాలనూ విశదంగా అధ్యయనం చేసిన మీదట ఈ ఆలయాన్ని క్రీ.శ.పదహారవ శతాబ్దం తొలినాళ్ళలో (దాదాపుగా 1501-1525 మధ్యకాలంలో) నిర్మించినట్లు చెప్పవచ్చు.ఇక రంగనాథ ఆలయం గురించిన మొట్టమొదటి ప్రస్తావన 1479 (క్రీ.శ.1557) నాటి ఒక శాసనంలో కనిపిస్తుంది. ఆ శాసనం గండికోటలోని రంగనాయకుని గుడికి భూమిని మాన్యంగా ఇచ్చినట్లు తెలుపుతుంది. ఈ ఆలయ నిర్మాణశైలిని బట్టి చూస్తే రంగనాథ ఆలయం నూటికి నూరు పాళ్ళూ విజయనగర రాజుల నిర్మాణమేనని స్పష్టమౌతుంది. ఈ ఆధారాలను బట్టి ఈ ఆలయాన్ని క్రీ.శ. 15 శతాబ్దంలో నిర్మించినట్లుగా చెప్పవచ్చు. ఇంతటి చారిత్రక ప్రాముఖ్యం కలిగిన గండికోటను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు అప్పట్లో ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంకల్పించారు. ఇందుకుగానూ 10 వేల కోట్ల రూపాయలను అప్పట్లో కేటాయించిన ప్రభుత్వం, రాబోయే నాలుగేళ్ల కాలంలో ఎకో టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దాలని ప్రకటించింది. ఈ ప్రాంతంలో 2వేల ఎకరాలలో సైన్స్‌సెంటర్, ఎంటర్‌టైన్‌మెంట్‌పార్కు, లైట్‌షో, ఫిల్మ్‌సిటీ, నాలెడ్జ్ సిటీ తదితర సౌకర్యాలు కలిగిన సముదాయాలను నిర్మించాలని నిర్ణయించారు. అయితే, ఆయన అకాల మరణం తర్వాత?. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు గండికోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని మాటలు చెప్పారు కానీ చేతల్లో చూపలేదు.. కొద్దో గొప్పో యాత్రికులు బస చేసేందుకు వసతి సౌకర్యాలను నిర్మించారు. గండికోట రాయలసీమ జిల్లాలోనే పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుంది. పాడుబడ్డ గుర్రపుశాలలు, రాణి ఆవాసాలులాంటివి నేటికీ ఇక్కడ దర్శనమిస్తున్నాయి. గండికోటను పర్యాటకంగా మాత్రం అభివృద్ధి చెందలేదు. ప్రభుత్వాలు మారుతున్నాయే కాని గండికోటను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు .. ప్రతి వారం శుక్ర , శని , ఆదివారాలలో ఇక్కడ సందర్శకుల తాకిడి అధికంగానే ఉంటుంది .. కాని అభివృద్ధి లేకపోవడంతో యాత్రికులు అర కొర సౌకర్యాలతో ఇక్కడ ఉండలేక పోతున్నారు. ఇప్పటికైనా ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వం దీనిపై దృష్టిపెడితే పర్యాటకంగా మంచి ఆదరణ తీసుకురావచ్చున్నది పర్యాటకుల అభిప్రాయం. టూరిజం మంత్రిగా ఉన్న రోజా నైనా గండికోటను పట్టించుకోవాలని, కోట్ల రూపాయలు ఆర్జించే సత్తా ఉన్న గండి కోటను అభివృద్ధి పరచాలని స్థానికులు , యాత్రికులు కోరుకుంటున్నారు.

# బిజెపి కుట్రలను వ్యతిరేకించండి

విశాఖ స్టీల్ ప్లాంట్ బలహీనపరిచే విధంగా పూర్తిస్థాయి ఉత్పత్తులను చేయకుండా బిజెపి చేస్తున్న కుయుక్తులను కుట్ర లను వ్యతిరేకించండని సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు పిలుపునిచ్చారు నేడు సిపిఎం స్టీల్ డివిజన్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట ధర్నా నిర్వహించారు దీనిలో పెద్ద ఎత్తున ప్రభుత్వ యాజమాన్యాల విధానాలకు వ్యతిరేకంగా నినదించారు ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం కార్పొరేటర్ డా.బి.గంగారావు మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా స్టీల్ ఉత్పత్తులకు మంచి గిరాకీ ఉన్నప్పటికీ ఉత్పత్తులపై ఆంక్షలతో దీనిని నిర్వీర్యం చేస్తున్నారని ఆయన అన్నారు దీనికి ఉత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగానే ఉత్పత్తిని తగ్గిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గడచిన 510 రోజులుగా చేస్తున్న ఉద్యమంపై ప్రజా మద్దతును తగ్గించాలన్న కుట్రలో భాగంగానే నేడు కోకో ఓవెన్ బ్యాటరీ 1&2 ప్రైవేటీ కరణకు శ్రీకారం చుట్టారని ఆయన వివరించారు తక్షణం ప్లాంటును బలహీనపరిచే చర్యలను ఆపాలి అలాగే పూర్తి సామర్థ్యంతో నడపాలి లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు సిపిఎం స్టీల్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రామా రావు మాట్లాడుతూ ప్రభుత్వ చర్య లను సమర్థిస్తున్న స్టీల్ యాజమాన్యం తన వైఖరిని మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు ప్లాంట్ లో విభాగాల వారీగా ప్రైవేటీకరణకు శ్రీకారం చుడుతున్నారని అందులో భాగమే కోకో ఓవెన్ బ్యాటరీ 1&2 మరమ్మత్తులకై టెండర్లు పిలిచారని ఆయన వివరించారు అలాగే బ్లాస్ట్ ఫర్నెస్ 3,2 ఉత్పత్తులు నిలుపుదల చేసి ఎస్ఎంఎస్ హిట్ల సంఖ్య తగ్గించ డం ద్వారా మిల్స్ ఉత్పత్తులపై ప్రభావం పడి తద్వారా నష్టాలు వచ్చాయని చూపి ప్రైవేటు వారికి కారు చౌకగా కట్టబెట్టాలనే కుట్ర దీనిలో దాగుందని ఆయన వివరించారు. కనుక దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం మరింత అప్రమత్తంతో ఉద్యమిం చాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం స్టీల్ డివిజన్ కార్యదర్శి పి శ్రీనివాసరాజు,సిపిఎం స్టీల్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వై టి దాస్,యు రామస్వామి,కె యమ్ శ్రీనివాస్,బి అప్పారావు,టివి కె రాజు, నమ్మి రమణ,జి శ్రీనివాస్,వివి రమణ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన టీడీపీ నేతలు

పల్నాడు నడిగడ్డలో ఇటీవల జరిగిన దాడిలో పోలీసులు బనాయించిన అక్రమ కేసులపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు కోరుతూ నరసారావు పేట నియోజకవర్గ టీడీపి ఇంచార్జి చదలవాడ అరవింద బాబుతో కలసి నరసరావుపేటలో జిల్లా ఎస్పీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నడిగడ్డ గ్రామంలో ప్రజలు అమ్మవారు పొంగళ్ళు పెట్టుకుంటున్న నేపథ్యంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అల్లర్లు సృష్టించేందుకు బీసీ వర్గీలపై వైసీపీ వర్గీయులను రెచ్చగొట్టి అత్యంత దారుణంగా రాళ్లతో, మారనాయుధాలతో దాడులు చేసి తలలు పగలగొట్టడమే కాక ఎమ్మెల్యే ప్రోత్బలంతో బాధిత వర్గీలపై అక్రమంగా హత్యాయత్నం కేసులు బనాయించి జైలుకు పంపడాన్ని ఖండిస్తూ కేసు పై న్యాయ విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కి విజ్ఞప్తి చేశారు. వినుకొండ సీఐ అశోక్ బాబు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తో కుమ్మక్కై ఏకపక్షంగా వ్యవహరిస్తూ టిడిపి వర్గీలపై అక్రమంగా అత్యాయత్నం కేసులు పెడుతున్నారని అతనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిడిపి వర్గీయులపై దాడి చేసి తలలు పగలగొట్టి కుట్లుపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుంటే పోలీసులు కనీసం ఫిర్యాదు కూడా తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. దెబ్బతిన్న వర్గీలపైనే సీఐ అక్రమంగా హత్యాయత్నం కేసు నమోదు చేసి జైలుకు పంపారని వివరించారు.

# వ్యక్తి ఆత్మహత్య

అంబేద్కర్ అంబేద్కర్ జిల్లా అయినవిల్లి మండలం ఎస్.మూలపాలెం గ్రామంలో పురుగుల మందు సేవించి నామాల శేషగిరి (30) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. తాడేపల్లి గూడెం పరిసర ప్రాంతంలో డైరీఫాం నడుపుతున్న తన వద్ద నుండి ఆవుని దొంగిలించుకు వచ్చాడని శేషగిరి పై వరప్రసాద్ ఆరోపణలు చేస్తున్నాడు. మంగళవారం నాడు లక్ష రూపాయలు అప్పు ఇప్పిస్తానని వరప్రసాద్ ని ఎస్.మూలపాలెం రమ్మని మద్యం మత్తులో పాడుబడిన బావిలోకి శేషగిరి తోసేసాడని సమాచారం. అయితే, వరప్రసాద్ సురక్షితంగా బావినుంచి బయటపడ్డాడు. దాంతో విషయం బయటపడిపోతుందన్న భయంతో శేషగిరి ఆత్మహత్య చేసుకొన్నట్లు ప్రసాద్ ఆరోపించాడు. పోస్టుమార్టం నిమిత్తం శేషగిరి మృతదేహాన్ని అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. .

# తొమ్మిదిమంది దొంగలు అరెస్టు

కడప కడప జిల్లా జిల్లాలోని పులివెందుల అర్బన్, రూరల్, కడప వన్ టౌన్ పరిధిలో ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడుతున్న తొమ్మిది మందిని పోలీసులు అరెస్ట్ చేసారు. వీరిలో ఇద్దరు కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారుగా విచారణలో వెల్లడయింది. మరో ముగ్గురిపై పలు దొంగతనం కేసుల్లో నింధితులు అయినట్లు జిల్లా ఎస్పీ అన్బురాజన్ వెల్లడించారు. నిందితులనుంచి 17 లక్షల విలువ చేసే 314 గ్రాములు బంగారం నగలు, 80 గ్రాములు వెండి, 45 వేల రూపాయలు నగదు, 2 బైక్ లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కడప వన్ సిఐ నాగరాజు, పులివెందుల అర్బన్, రూరల్ సిఐలు రాజు, బాల మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ 36 వ వర్ధంతి..

## ఘనంగా నివాళి

కడప జనం కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖామంత్రి ఎస్.బి అంజాద్ బాష కొనియా డారు.బుధవారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా స్థానిక నగరంలోని మహావీర్ సర్కిల్ వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఉప ముఖ్యమంత్రి ఎస్. బి అంజాద్ బాష పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషమాట్లాడుతూ...బాబు జగ్జీవన్ రామ్ సామాన్య కుటుంబం లో జన్మించి, స్వాతంత్ర పోరాటంలో పాల్గొని స్వాతంత్ర్య సాధనలో విశేష సేవలందించి భారత దేశ ఉపప్రధానిగా, భారత ప్రభుత్వం లో కార్మిక శాఖామంత్రి గా,వ్యవసాయ శాఖ మంత్రిగా, పార్లమెంటులో సుదీర్ఘంగా పనిచేసిన పార్లమెంట్ సభ్యునిగా చరిత్రలో నిలిచిన మహనీయుడన్నారు. దేశంలో ఎన్నో ఉన్నత పదవులను అలంకరించి బడుగు,బలహీన వర్గాలు అభ్యున్నతికి కృషి చేసిన మహానేత బాబు జగజ్జీవన్ రామ్ అని అన్నారు.ఎన్నో ఉద్యమాలు చేసి కార్మిక చట్టాల్లో,వ్యవసాయ రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి బడుగు,బలహీన వర్గాలు ప్రజలకు ఆశాజ్యోతి గా నిలిచారన్నారు. దేశ.ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుల్లో బాబు జగజీవన్ రామ్ మొదటి వరసలో ఉంటారని తెలిపారు.దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పథకాలను తీసుకువ చ్చారన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలకు అనుగుణంగా

బడుగు బలహీన వర్గాల కోసం గతంలో ఎన్నడూ లేనివిధంగా మంత్రి వర్గ కూర్పులో 70% స్థానాలు బీసీ,ఎస్సి ,ఎస్టి, మైనార్టీలకు కేటాయించి సామాజిక న్యాయం చేశారన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నామినేటెడ్ పదవుల్లో చట్టాన్ని తీసుకొనివచ్చి 50 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు.బాబు జగ్జీవన్ రావ్ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ.. అందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పులి సునీల్, మాసీమ బాబు, స్థానిక కార్పోరేటర్లు, వైసీపీ నాయకులు రెడ్డన్న, మనోజ్ కుమార్,తదిత రులు పాల్గొన్నారు

# అనుమానంతో యువకుడిపై దాడి

చిత్తూరు తన భార్యతో వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో యువకుడిని కత్తితో దాడి చేశాడు. చిత్తూరులో ఈ ఘటన కలకలం రేపింది. ఎప్పుడూ రద్దీగా ఉండే ఎంజీఆర్ వీధిలో ఉన్నట్లుండి అరుపులు, కేకలు వినిపించడంతో దుకాణదారులంతా ఉలిక్కిపడ్డారు. అందరూ తేరుకునేలోపే రక్తస్రావమైన వ్యక్తి పరిగెత్తుకుంటూ స్టేషన్‌కు వెళ్లగా కత్తితో పొడిచిన వ్యక్తి పరారయ్యాడు. స్థానికుల వివరాల మేరకు... సంతపేట ఇంగిరానగర్‌కు చెందిన సాయి ప్రకాష్ ఇటీవలే డిగ్రీ పూర్తి చేసి కంప్యూటర్ కోర్సు నేర్చుకుంటున్నాడు. అదే కాలనీకి చెందిన శీనా బేకరి నడుపుతున్నాడు. తన భార్యతో సాయి ప్రకా?షకు వివాహేతర సంబంధం ఉందని శీనా అనుమానిస్తూ వచ్చాడు. మందలించినా వినకుండా సాయి ప్రకాష్ ఆమెతో తరచూ ఫోన్లు చేయడమేగాక కనపడిన చోట మాట్లాడుతుండేవాడు. ఆగ్రహానికి గురైన శీనా మంగళవారం అతడిని అనుసరించాడు. ఎంజీఆర్ వీధిలోని కంప్యూటర్ సెంటర్‌కు వచ్చిన సాయి ప్రకా?షపై అప్పటికే అక్కడికి చేరుకున్న శీనా కత్తితో దాడి చేశాడు. మెడపై నాలుగైదుసార్లు పొడిచాడు. రక్తస్రావం కావడంతో సాయి ప్రకాష్ తన ద్విచక్ర వాహనాన్ని తీసుకొని చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి అతనే నడుపుకుంటూ వెళ్లిపోయాడు. చికిత్స చేసిన డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం సీఎంసీకి రెఫర్ చేశారు. కొంతసేపటికి నిందితుడు శీనా ఒకటో పట్టణ సీఐ నరసింహరాజు సమక్షంలో లొంగిపోయారు.

# దళిత జన బాంధవుడు డాక్టర్



### బాబు జగ్జీవన్ రామ్ వై ఎస్ ఆర్ సి పి కర్నూలు జిల్లా కార్యదర్శి రైల్వే ప్రసాద్

కర్నూలు సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగి ఎన్నో ఉన్నత పదవులు చేపట్టిన దళిత జన బాంధవుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని వై ఎస్ ఆర్ సి పి కర్నూలు జిల్లా కార్యదర్శి రైల్వే ప్రసాద్ అన్నారు. దళితుల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ 35 వ వర్ధంతి సందర్భంగా ఐదు రోడ్ల కూడలిలో ఉన్న బాబు జగజ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రైల్వే ప్రసాద్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రం చాంద్వా జిల్లాలో జన్మించారని ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు మరియు సంఘ సంస్కర్త అని కొనియాడారు. భారత పార్లమెంటులో సుమారు 40 ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించారని మరియు ఉప ప్రధానిగా వ్యవహరించారని అన్నారు. 13వ వార్డు వైయస్సార్సీపి ఇంచార్జి లక్ష్మన్న వైఎస్ఆర్ సీపీ నాయకులు 12వ వార్డు ఇంచార్జి చాట్ల నవీన్ మాట్లాడుతూ అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషిచేసిన మహనీయుడు అని అభివర్ణించారు. జగ్జీవన్ రామ్ అనతి కాలంలోనే తన పరిపాలనా దక్షత ప్రజల పట్ల ఎనలేని ప్రేమ నిస్వార్థ సేవతో అసమాన ప్రతిభ కనబరిచి ఎన్నో ఘన విజయాలు సాధించి తిరుగులేని నాయకునిగా గుర్తింపు పొందారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ విద్యార్థి దశ నుండి గాంధీజీ అహింసా వాదానికి ఆకర్షితులై 1930 లో జరిగిన సత్యాగ్రహోద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిన్నారని పేర్కొన్నారు. చట్టసభలకు మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై సంచలనం సృష్టించారని జాన్ గ్లీసన్ అభిప్రాయపడ్డారు అని అన్నారు. ఆయన అడుగుజాడల్లోనే నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాతర్ల రాజేష్ బాబు వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ సిటీ నగర కార్యదర్శి అశోక్ బాబు, 13వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు ఏలియా, అరుణ్, 40 వ వార్డు నాయకులు ఆంజనేయులు హాజరయ్యారు.

## దళిత జన బాంధవుడు బాబు జగ్జీవన్ రామ్ :- యం సుధాకర్ బాబు



కర్నూలు , సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగి ఎన్నో ఉన్నత పదవులు చేపట్టిన దళిత జన బాంధవుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం సుధాకర్ బాబు గారు ఆయన సేవలను కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ గారు బీహార్ రాష్ట్రం చాంద్వా జిల్లాలో జన్మించారని ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు మరియు సంఘ సంస్కర్త భారత పార్లమెంటులో సుమారు 40 ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించారని మరియు ఉప ప్రధానిగా వ్యవహరించారని, బాబు జగ్జీవన్ రామ్ గారు విద్యార్థి దశ నుండి గాంధీజీ అహింసా వాదానికి ఆకర్షితులై 1930 లో జరిగిన సత్యాగ్రహోద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిన్నారని జగ్జీవన్ రామ్ గారు అనతి కాలంలోనే తన పరిపాలనా దక్షత ప్రజల పట్ల ఎనలేని ప్రేమ నిస్వార్థ సేవతో అసమాన ప్రతిభ కనబరిచి ఎన్నో ఘన విజయాలు సాధించి తిరుగులేని నాయకునిగా గుర్తింపు పొందారని చట్టసభలకు మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై సంచలనం సృష్టించారని జాన్ గ్లీసన్ వారు అభిప్రాయపడ్డారు. ఈ రోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జగ్జీవన్ రామ్ గారి 35 వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయం నందలి జగ్జీవన్ రామ్ గారి చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్థానిక ఐదు రోడ్ల కూడలి నందలి జగ్జీవన్ రామ్ గారి కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు జాన్ విల్సన్ డిసిసి ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ పిసిసి అధికార ప్రతినిధి ఏ కరుణాకర్ బాబు ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పోతుల శేఖర్ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ గుప్త మాజీ కార్పొరేటర్ యం శివానంద్ ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుంకన్న మద్దిలేటి రామకృష్ణారెడ్డి ఖాజాహుస్సేన్ మహిళాకాంగ్రెస్ ఎస్ ప్రమీల కె వెంకటలక్ష్మి మద్దమ్మ మొదలు వారు పాల్గొన్నారు.

# జూలై 9 నుండి 11 వరకు జరిగే సామాజిక ఉద్యమ చైతన్య శిక్షణా తరగతులను జయప్రదం చేయండి




### యం డి ఆనంద్ బాబు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

కర్నూలు , జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా సామాజిక తరగతులను చైతన్యపరిచి క్షేత్రస్థాయిలో ఉద్యమించేందుకు నాయకత్వాన్ని సిద్ధం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మిగనూరు పట్టణంలోని కెవిపిఎస్ జిల్లా ఉప కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశాన్ని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ దేవసహాయం అధ్యక్షతన నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి ఆనంద్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న దళిత వ్యతిరేక విధానాల కారణంగా రోజురోజుకు దళితులు హక్కులకు దూరంగా నెట్టి వేయబడుతున్నారన్నారు.

వీటికి తోడు ఆదిపత్య వర్గాల దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్న మాకు పట్టవన్నట్లు ప్రభుత్వాల వ్యవహారం కనిపిస్తోందన్నారు. హక్కులు అడుక్కుంటే రావు పోరాడి సాధించుకోవాలన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో మరింత చైతన్యవంతంగా ఉద్యమించేందుకు నాయకత్వాన్ని సమాయుత్తం చేసుకునేందుకై జూలై 9, 10న ఎమ్మిగనూరు కేంద్రంగా, జూలై 10, 11న కర్నూలు కేంద్రంగా రెండు చోట్ల కెవిపిఎస్ గా సామాజిక చైతన్య శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని. శిక్షణ తరగతులకు అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ జయరాజు, జిల్లా సహాయ కార్యదర్శి బి కరుణాకర్, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి ఆనందరావు, పట్టణ నాయకులు ఆంథోనీ, పెద్ద కడుబూరు మండల కార్యదర్శి కె.బి ఆనందరాజు, కౌతాళం, కోసిగి, కోడుమూరు, గూడూరు, కర్నూలు, నందవరం మండలాల కార్యదర్శులు మారయ్య, రామకోటి హనుమంతు, సుధాకర్, నాగరాజు, వెంకటేష్, కనక వీడు రాజు కర్నూలు ఓల్డ్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు రమణ, ఆంద్రా గురుస్వామి, కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ జి కృష్ణ, దళిత మహిళా సంఘం జిల్లా నాయకులు విజయమ్మ పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు.

# విజయ్ దేవరకొండ సక్సెస్ రేట్ అంతేనా?

కెరీర్ ప్రారంభంలో చిన్న చిన్న పాత్రల్లో నటించిన రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ.. ఇప్పుడు హీరోగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకునేందుకు కృషి చేస్తున్నారు. 2011లో 'నువ్విలా' సినిమాతో తెరంగేట్రం చేసిన ఎఆ.. ఆ తర్వాత 'లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్' చిత్రంలో కనిపించాడు. 2015లో 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమాలో సపోర్టింగ్ రోల్ తో స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేశాడు. ఈ క్రమంలో 2016లో 'పెళ్లిచూపులు' మూవీతో హీరో అవతారమెత్తి అందరి దృష్టిని ఆకర్షించాడు 'అర్జున్ రెడ్డి' చిత్రంతో యూత్ ఆడియన్స్ కు బాగా దగ్గరయ్యాడు విజయ్ దేవరకొండ. దీని తర్వాత అర డజను సినిమాల్లో నటించిన వీడీ.. కొన్ని చిత్రాల్లో గెస్ట్ రోల్స్ కూడా చేశారు. ప్రస్తుతం వరుస పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ లైన్ లో పెడుతున్నారు. అయితే ఇప్పుడు లైగర్ న్యూడ్ పోస్టర్ రిలీజ్ చేసాక సోషల్ మీడియా లో పెద్ద ఎత్తున విజయ్ గురించి చర్చ జరుగుతుంది . విజయ్ చేసిన సినిమాలు హిట్స్ కంటే ఫెయిల్యూర్ లు



ఎక్కువ అని విజయ్ వల్ల టాలీవుడ్ నష్టాల్లో ఉందని సోషల్ మీడియాలో ఒక వర్గం సినిమా జనాలు చర్చలు జరుపుతున్నారు.. ఎఆ కెరీర్ లో 'పెళ్లి చూపులు' 'అర్జున్ రెడ్డి' మరియు 'గీత గోవిందం' వంటి మూడు సినిమాలను హిట్స్ గా ట్రేడ్ వర్గాలు పరిగణిస్తారు. కాకపోతే 'పెళ్లి చూపులు' మూవీ సక్సెస్ క్రెడిట్ లో మేజర్ పార్ట్ మాత్రం డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తీసుకెళ్లిపోయారు. 'అర్జున్ రెడ్డి' 'గీత గోవిదం' సినిమాలు మాత్రమే క్లీన్ హిట్స్ గా నిలిచాయి. మధ్యలో 'మహానటి' మూవీ కూడా విజయం సాధించింది కానీ.. అది విజయ్ ఖాతాలో వేయలేం. ఇక 'ద్వారక' 'ఏమంత్రం వేశావే' పరాజయం చవిచూడగా.. ఎన్నో అంచనాలు పెట్టుకున్న ద్విభాషా చిత్రం 'నోటా' డిజాస్టర్ అయింది. దీని తర్వాత వచ్చిన 'టాక్సీవాలా' 'డియర్ కామ్రేడ్' సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. రెండేళ్ల క్రితం మంచి అంచనాలతో వచ్చిన 'వరల్డ్ ఫేమస్ లవర్' భారీ డిజాస్టర్ గా నిలిచింది. ఇలా విజయ్ దేవరకొండ కెరీర్ లో సినిమాల్లో మూడు మాత్రమే హిట్టవ్వగా.. మిగతా ఆరు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. సినిమాలు ఫ్లాప్ అవ్వడం తో నిర్మాతలు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా.. టాలీవుడ్ నష్టాల్లోకి రావడానికి కారణమయ్యారని నెట్టింట కామెంట్స్ వినిపిస్తున్నాయి. సినిమాలతో కంటే రియల్ లైఫ్ యాటిట్యూట్ తోనే విజయ్ దేవరకొండ ఎక్కువ పాపులారిటీ సంపాదించుకున్నాడని అంటున్నారు. ఈ విధంగా సోషల్ మీడియాలో తెచ్చుకున్న ఫాలోయింగ్ తోనే ఆఫర్స్ అందుకుంటున్నాడని కామెంట్స్ చేస్తున్నారు. ఏదేమైనా చివరగా 'వరల్డ్ ఫేమస్ లవర్' తో భారీ పరాజయాన్ని మూటగట్టుకున్న ఈసారి ఎలాగైనా హిట్టు కొట్టాల్సిన అవసరం ఏర్పడింది.




# యశ్ లో విన్నర్స్ యాటిట్యూడే అతన్ని స్టార్ ని చేసింది!

సంపాదించడం ఒక్కటే కాదు. దాన్ని తెలివిగా ఇన్వెస్ట్ చేయాలి. అది డబ్బు అయినా..ట్యాలెంట్ అయినా..స్కిల్ అయినా సరే. అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరగలం. సవ్యమైన మార్గంలో వాటిని ఇన్వెస్ట్ చేసినప్పుడు టార్గెట్ రీచ్ అవుతాం. ఏరంగంలో రాణించాలన్నా ఈ స్కిల్స్ తప్పనిసరి. తెలివి తేటల్నే పెట్టుబడిగా పెట్టి బిలీయనీర్స్ గా ఎదిగిన వారెందరో. ప్రపంచాన్ని శాషిస్తోన్న ఎంతో మంది మేథావులు కేవలం డబ్బుతోనే ఆస్థాయికి చేరుకోలేదు. అంతకు మించి తమ తెలివితేటలు.. .ప్రతిభ ఆధారంగానే సాధ్యమయ్యాయి అన్నది నమ్మాల్సిన నిజం. విన్నర్స్ యాటిట్యూడ్ ఉన్నవాడికే ఇదంతా సాధ్యం. అవును కన్నడ రాకింగ్ స్టార్ యశ్ ఎదిగిన వైనం చూస్తే ఈ విషయాలన్ని మరోసారి స్మరించుకోక తప్పదు. అతను ఎదిగిన విధానం నిజంగా ఎంతో మందికి స్ఫూర్తినిస్తుంది. ప్రతిభ ఆధారంగానే పాన్ ఇండియా స్టార్ అయ్యాడు అన్నది పచ్చి నిజం. నర్మగర్భంగా ఒప్పుకోవాల్సిన వాస్తవం. విన్నర్స్ యాటిట్యూడ్ ఉన్న వాళ్లే లక్ష్యాల్ని చేధించగలరని యశ్ ని చూస్తే తెలుస్తుంది. విజయం విషయంలో వాళ్లకి ఓ క్లారిటీ ఉంటుంది. ఏది చేసినా పట్టుదలగా చేస్తారు. అవసరమైతే తగ్గడానికి..నెగ్గడానికి రెడీగా ఉంటారు. బయట సమాజానికి అలాంటి అచీవర్స్ చేసే పనులు ఓ పిచ్చోడ్ని చూసినట్లు అనిపిస్తుంది. కానీ వాళ్ల లైఫ్ విషయంలో వాళ్లు పూర్తి క్లారిటీతో ఉంటారు. వాళ్లు జీవితాన్ని చాలా గొప్పగా ఉన్నతంగా ఊహించుకుంటారు .అందుకోసం ఎంతైనా శ్రమిస్తారు. ఎక్కడ ఉండాలని వాళ్లు అనుకుంటారో? అక్కడ ఉన్నట్లు గా ఊహించుకుంటారు. అలా ఆలోచించినప్పుడే గమ్యస్థానానికి చేరుకోవాడనికి మార్గాలు..మెట్లు కనిపిస్తాయి. యశ్ ప్రయణం ఇలాగే సాగింది. అతను సీరియల్స్ చేసి నేడు పాన్ ఇండియా స్టార్ అయ్యాడంటే? అతని లైఫ్ని ఆ రకంగా విజువలైజ్ చేసుకున్నాడు కాబట్టే. ఆరకమైన శ్రమ..కష్టం పడ్డాడు కాబట్టే సానుకూలమైన ఫలితాలు వచ్చాయి. ఒక హీరో అనేవాడు ఎలా ఉండాలి? అన్నది అతను మనసులో బలంగా వేసుకున్నాడు. తను హ్యాండ్ సమ్ గా కనిపంచడం కోసం చిన్న ఆదాయాన్నే పెట్టుబడిగా పెట్టాడు. ఆ రకంగా కనిపించడానికి తన చిన్న పాటి సంపాదనే తనపై ఇన్వెస్ట్ చేసాడు. కారు..బంగాళా అని కాకుండా వచ్చిన చిన్న ఆదాయంతోనే మంచి బట్టలు కోసం ఖర్చు చేసాడు. హెయిర్ స్టైల్ ..బ్రాండెడ్ షూస్ ఇలా ఆహార్యం విషయంలో తన సంపాదనని పెట్టుబడిగా పెట్టాడు. ఇప్పుడు ఒక్కో సినిమాకు కోట్ల రూపాయలు పారితోషికం అందుకుంటున్నాడు. వచ్చిన లాభాల్లో సైతం వాటా అందుకునే స్థాయికి ఎదిగాడు. అందుకే 'కష్టే ఫలి' అన్న మాటని ఇక్కడ మరోక్కసారి గుర్తు చేసుకోవాలి.



## దుమ్ములేపిన పంత్.. ఏకంగా! దిగజారిన కోహ్లి ర్యాంకు.. ఇక బెయిర్స్టో..



ఐసీసీ టెస్టు తాజా ర్యాంకింగ్స్లో టీమిండియా బ్యాటర్ రిషభ్ పంత్ అదరగొట్టాడు. ఏకంగా ఐదు స్థానాలు ఎగబాకి ఐదో స్థానంలో నిలిచాడు. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన రీషెడ్యూల్డ్ టెస్టులో వికెట్ కీపర్ బ్యాటర్ పంత్ అద్భుత ఆటతీరు కనబరిచిన విషయం తెలిసిందే. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ(146 పరుగులు), రెండో ఇన్నింగ్స్‌లో అర్ధ శతకం(57 పరుగులు) సాధించాడు. ఈ క్రమంలో 801 పాయింట్లు తన ఖాతాలో వేసుకున్న పంత్... టాప్-5లోకి దూసుకువచ్చాడు. మరోవైపు టాప్-10లో భారత ఆటగాళ్లలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఒక్కడికే స్థానం దక్కింది. కోవిడ్ బారిన పడి ఇంగ్లండ్‌తో టెస్టుకు దూరమైన అతడు ఒక స్థానం దిగజారి తొమ్మిదో ర్యాంకుకు పడిపోయాడు. ఇక ఈ మ్యాచ్‌లో విఫలమైన టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి ఏకంగా నాలుగు స్థానాలు దిగజారి 13వ ర్యాంకుకు పడిపోయాడు. ఇదిలా ఉంటే ఎడ్జ్‌బాస్టన్‌లో దుమ్ము లేపిన ఇంగ్లండ్ టెస్టు జట్టు మాజీ కెప్టెన్ జో రూట్ 923 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. సెంచరీతో ఆకట్టుకున్న జానీ బెయిర్‌స్టో ఏకంగా 11 స్థానాలు ఎగబాకాడు. పదో ర్యాంకు సాధించాడు. కాగా టీమిండియాతో రీషెడ్యూల్డ్ టెస్టులో ఇంగ్లండ్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ 2-2తో సమమైంది.

## రూట్, బెయిర్‌స్టోపై సచిన్ ప్రశంసల జల్లు.. బ్యాటింగ్ చేయడం ఇంత సులువా?!

ఇంగ్లండ్ బ్యాటర్లు జో రూట్, జానీ బెయిర్‌స్టోపై టీమిండియా దిగ్గజం సచిన్ టెండుల్కర్ ప్రశంసలు కురిపించాడు. బ్యాటింగ్ చేయడం ఇంత సులువా అనేలా అందరినీ ఆశ్చర్యపరిచారని కొనియాడాడు. కాగా టీమిండియాతో జరిగిన రీషెడ్యూల్డ్ టెస్టులో ఇంగ్లండ్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇక ఈ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో మాజీ కెప్టెన్ జో రూట్(142 పరుగులు- నాటౌట్), బెయిర్‌స్టో(114 పరుగులు- నాటౌట్) 269 పరుగులు భాగస్వామ్యం నమోదు చేశారు. భారత బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా భీకర బ్యాటింగ్‌తో చెలరేగారు. ఇరువురూ సెంచరీలతో అజేయంగా నిలిచారు. తద్వారా మూడో రోజు వరకు పర్యాటక జట్టు చేతుల్లో ఉన్న మ్యాచ్‌ను.. అమాంతంగా లాక్కొని ఇంగ్లండ్‌ను ఏడు వికెట్ల తేడాతో గెలిపించారు. దీంతో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ 2-2తో సమమైంది. ఈ నేపథ్యంలో ట్విటర్ వేదికగా స్పందించిన సచిన్.. రూట్, బెయిర్‌స్టోలను అభినందించాడు. "ఇంగ్లండ్‌కు ఇది ఓ ప్రత్యేకమైన విజయం. సిరీస్ సమమైంది. జో రూట్, జానీ బెయిర్‌స్టో అద్భుత ఫామ్ కనబరిచారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190